# సాగుకు సన్నద్ధం



- నిండుగా నిజాంసాగర్..
- యాసంగి పంటలకు ఢోకా లేనట్లే..
- త్వరలోనే నీటి విడుదల
- సంతోషంతో సాగుకు సన్నద్ధమైన రైతులు
- ముందస్తు నాట్లు వేసేందుకు సన్నాహాలు
- 1.45 లక్షల ఎకరాల్లో పంటల సాగు


నిజాంసాగర్, డిసెంబర్ 6: యాసంగి సాగుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం యాసంగికి సరిపడా నీరు నిల్వ ఉండడంతో పంటల సాగుకు ఎలాంటి ఢోకా లేదని భరోసాతో ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి మట్టం 1405.00 అడుగులు (17.80 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 1403.86 అడుగుల (16.16 టీఎంసీలు) వద్ద ఉన్నది. దీంతో ఆయకట్టు కింద నిజాంసాగర్ నుంచి అలీసాగర్ వరకు సాగునీటికి ఇబ్బందులు దూరమయ్యాయి. దీంతో రైతన్నలు సంతోషంగా యాసంగి పంటల సాగుకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే ఆయకట్టు కింద తుకాలు సిద్ధం చేస్తూ, నాట్లు వేసేందుకు దుక్కులు దున్నుకుంటున్నారు.

**ముందస్తు సాగుకు సన్నద్ధం**

నిజాంసాగర్ ఆయకట్టు కింద నిజాంసాగర్, బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్, వర్ని, రుద్రూర్, కోటగిరి, పొతంగల్,బోధన్ మండలాల్లో రైతన్నలు ముందస్తు సాగుకు సన్నద్ధమయ్యారు. వారం రోజుల క్రితం నారు మడికి నీరు అవసరం ఉండడంతో 800 క్యూసెక్కుల చొప్పున వారం రోజుల పాటు ఆయకట్టుకు ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల చేపట్టారు. దీంతో రైతులు నారుమడి సిద్ధం చేసుకొని నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

**1.45 లక్షల ఎకరాల్లో సాగు**

నిజాంసాగర్ మొదటి ఆయకట్టుతోపాటు అలీసాగర్ వరకు డిస్ట్రిబ్యూటరీ –49 వరకు 1.45లక్షల ఎకరాల్లో పంటల సాగు చేయనున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో 16 టీఎంసీల నీరు నిలువ ఉండడంతో ఆయకట్టు సాగుకు ఎలాంటి ఢోకాలేదనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో సాగుకు సిద్ధం అవుతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు సైతం డిస్ట్రిబ్యూటరీ –49 వరకు నీటిని విడుదల చేస్తామని డీఐబీ సమావేశంలో పేర్కొన్నారు. నీటి విడుదల, ఎన్ని తడులు అనే అంశాలపై చర్చించి త్వరలో నీటి విడుదల తేదీలను ప్రకటిస్తామని చెప్పడంతో రైతన్నలు సంతోషంగా ఉన్నారు. ఇప్పటికే ఆయకట్టు కింద వర్ని, రుద్రూర్, నస్రుల్లాబాద్, బోధన్, కోటగిరి, పొతంగల్ ప్రాంతాల్లో చాలా మంది రైతులు వరి నారు మళ్లు వేసుకొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలను ప్రధాన కాలువ ద్వారా అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



నిజాంసాగర్ ఆయకట్టు కింద నాట్లు వేసేందుకు ట్రాక్టర్‌తో దున్నుతున్న ఓ రైతు

# బీఆర్ఎస్ నుంచి పలువురి సస్పెన్షన్



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ, డిసెంబర్ 6: బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామానికి చెందిన ఎంపీటీసీ శ్రావణి, ఆమె భర్త, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, దేశాయిపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బూనేకర్ ప్రకాశ్, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బూనేకర్ జ్యోతిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ బాన్సువాడ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ మోహన్‌నాయక్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి తెలిపారు. గురువారం వారు బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన మాట్లాడారు. బోర్లం ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి, ఆమె భర్త దేవేందర్‌రెడ్డి, దేశాయిపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బూనేకర్ ప్రకాశ్, మాజీ సర్పంచ్ బూనేకర్ జ్యోతి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి వారికి, బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారికి ఇక్కడ మంచి స్థానం ఉంటుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నెర్రె నర్సింహులు , దొడ్ల వెంకట్రామ్ రెడ్డి, మహ్మద్ ఏజాస్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పర్వారెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షలకు ఫీజు గడువు పెంపు

డిచ్‌పల్లి, డిసెంబర్ 6 : టీయూ పరిధిలోని కళాశాలల్లో డిగ్రీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు గడువును పెంచినట్లు పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ కోర్సులకు 1, 3, 5వ రెగ్యులర్ సెమిస్టర్, 2, 4, 6వ బ్యాక్‌లాగ్ సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లించే గడువు బుధవారంతో ముగిసిందని, రూ. 100 అపరాధ రుసుముతో ఈనెల 11 వరకు చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని లేదా టీయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆమె సూచించారు.

# అధికారులు అంకితభావంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

- అర్హులైన రైతులందరికీ రూ.లక్ష రుణమాఫీ వర్తించేలా చూడాలి
- జడ్పీ సమావేశంలో చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- పాల్గొన్న అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా

ఖలీల్‌వాడి, డిసెంబర్ 6 : రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా వివిధ శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సూచించారు. జిల్లా పరిషత్ హాల్‌లో బుధవారం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా పాల్గొన్నారు. ముందుగా ఇటీవల గుండెపో టుతో మృతి చెందిన బీఆర్ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డికి సంతాపంగా మౌనం పాటించారు. అనంతరం ఎజెండాలోని వివిధ అంశాలపై చర్చ చేపట్టి, వ్యవసాయ, అనుబంధ శాఖల పనితీరుపై సమీక్షించారు. రైతులకు రుణమాఫీ చేయాలని సభ్యులు కోరగా, అర్హులైన వారందరికీ లక్ష రుణమాఫీ ద్వారా ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని సంబంధిత వ్యవసాయాధికారులతోపాటు లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్‌కు జడ్పీ చైర్మన్ సూచించారు. ఈసారి వానకాలం సీజన్‌లో జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని పౌర సరఫరాల శాఖ అధికారులు సమావేశంలో సభ్యుల దృష్టికి తెచ్చా రు. ఇందులో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధా న్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కన్నా ప్రైవేట్ మార్కెట్‌లో వ్యాపారులు కొంతమేర ఎక్కువ ధర చెల్లించడంతో అనేకమంది రైతులు వారికి పంటను విక్రయించారన్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగలిగామని వివరించారు. ధాన్యం విక్రయించిన 50,732 మంది రైతుల ఖాతాల్లో 80 శాతం మేర రూ.714 కోట్లను జమ చేసినట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో మిగతా 20 శాతం బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులపై సభ్యు లు ప్రస్తావించగా, ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అంది న వెంటనే దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని డీఎస్‌వో చంద్రప్రకాష్ వివరణనిచ్చారు. పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న గోపాలమిత్ర నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ చైర్మన్ సూచించారు.

**పాఠశాలల్లో సామగ్రికి భద్రత కల్పించాలి**

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట తక్షణమే నైట్ వాచ్‌మెన్లు, అటెండర్లను నియమించి బడుల్లో సామగ్రికి భద్రత కల్పించాలని డీఈవోకు సూచించారు. వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ మెరుగైన వైద్య సేవలందేలా పర్యవేక్షణ జరుపాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుదర్శన్‌ను ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో ఇంటింటి సర్వే జరిపించి సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో గోవింద్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★Requirement: Experienced site engineer for construction site Experienced site supervisor for construction site Contact: 9052865599
NTZ-318491

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**WANTED**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

**CHANGE OF NAME**

★I KOTTASIVA BHOOMAIAH S/O POSHETTY KOTTASIVA R/o H No 1-78 Gottumukla Makloor Nizamabad T.s changed my new name as KOTHASHIV BHOOMAIAH S/O KOTHASHIV POSHETTY
NTZ-318623

**CHANGE OF NAME**

★I PUSHPA KOTTASIVA W/O KOTTASIVA BHOOMAIAH R/o H No 1-78 Gottumukla Makloor Nizamabad T.s Changed my new name as KOTHASHIV PUSHPA W/O KOTHASHIV BHOOMAIAH
NTZ-318623

**CHANGE OF NAME**

★I, SHAIK SHAHISTHA, R/o. H.No. 5-99, Singampally, Mugpal Mandal, Nizamabad Dt.-503 230, TS, have Changed My Name as SHAHISTHA, W/o. Mohammed Ameer.
NT-313045

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.